తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
3 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# చుక్కల్లో చంద్రుడు చల్లగరిగ చంద్రబోస్..



## పుట్టిన ఊరిపై మమకారం..

- అంచెలంచెలుగా అభివృద్ధికి చేయూత..
- అస్కార్ కు గుర్తింపుగా గ్రంథాలయ భవన నిర్మాణం..
- ఎంత ఎదిగినా ఊరును మరువని ప్రముఖ సినీగేయ రచయిత..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో/ చిట్యాల, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగకు చెందిన చంద్రబోస్ తన పదునైన పాటలతో సినీ పరిశ్రమలో అంచెలంచెలుగా ఎదిగారు... ఎంత ఎదిగినా పుట్టిన ఊరిపై మాత్రం తన మమకారాన్ని చూపిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు... గ్రామంలో అంచెలంచెలుగా అభివృద్ధికి చేయూత నందిస్తున్నారు... అస్కార్ అవార్డుకు తీపి గుర్తుగా చల్లగరిగలో సుమారు రూ. 30లక్షల అంచనా వ్యయంతో రెండు అంతస్థులతో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు... గతంలో కూడా స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనందించి ఆదర్శంగా నిలిచారు... గ్రామంలో తనకు తోచిన సహాయ సహకారాలు అందిస్తున్న చంద్రబోస్ ను ఈ ప్రాంతంలో పలువురు ప్రముఖులు ప్రశంసిస్తున్నారు... తన కలంతో కమ్మని పాటలెన్నో రాస్తూ లక్షలాది ప్రేక్షకుల అభిమానం చూరగొన్న చంద్రబోస్ ఈ ప్రాంతవాసి కావడం అభినందనీయమని కొనియాడుతున్నారు.

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబోస్..**

ఆర్ఆర్ఆర్ సినిమాలో 'నాటునాటు' పాట రాసి అంతర్జాతీయ స్థాయిలో ఆస్కార్ అవార్డు అందుకున్న ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్ ను గ్రామస్థులు గత 2023 ఏప్రిల్ 2న గ్రామంలో భారీ అభినందన ర్యాలీ నిర్వహించి, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అప్పటి సభలో చంద్రబోస్ హామి ఇచ్చారు... గ్రామంలో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ భవనాన్ని తొలగించి నూతన భవన నిర్మాణం కట్టిస్తానన్నారు. ఇచ్చిన హామి కనుగుణంగా నూతన భవన నిర్మాణానికి చంద్రబోస్ శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే చల్లగరిగ మిగతా 2లో..

## ఆగని మొరం అక్రమ వ్యాపారం



- చెరువు తవ్వేస్తున్న మాఫియా
- సెలవు దినాల్లో జోరుగా సాగిస్తున్న వైనం

**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్02 (జనంసాక్షి) :** సారంగాపూర్ మండలంలో మొరం దందా మూడు పువ్వులు ఆ రు కాయలుగా సాగుతున్నది. సెలవు దినాలతో పా టు రాత్రి వేళల్లోనూ ప్రభుత్వ అనుమతులు లేకుం డా ఇష్టారాజ్యంగా మొరం తరలిస్తూ లక్షలాది రూ పాయలను ఆర్జిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మండల కేంద్రంతోపాటు అడెల్లి ,కౌట్ల(బి),జామ్, శివారంలో ప్రాణహిత చేవెళ్ల వర్ధ కాల్వ తవ్విన ఇరువైపులా మొరం తోపాటు అడెల్లి జనగల కుంటా చెరువు నుండి జేసీబీలతో మొరం తవ్వి ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా వెంచర్లకు, ఇండ్ల బరంతీలకు తరలిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించిన గ్రామస్తులను మొరం మాఫియా బెదిరింపులకు గురిచేయడం చర్చనీయాంశంగా మారింది. మొరం మాఫియాతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు సైతం లాభపడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రోజూ రాత్రి అయితే చాలు చెరువులో మొరం తవ్వత్తు అడెల్లి ఆలయ సమీపంలో ఓ ప్రైవేట్ వ్యక్తి స్థలంలో వందల ట్రిప్పులు మొరం పోస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాలపై అధికారులు నోరు మెదపడం లేదు. వార్తలు సోషల్ మీడియాలో చక్కరలు కొడుతున్న అధికారులు పట్టించుకోక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది .చెరువు లో పెద్ద గుంతలు ప్రమాధకరంగా మారాయని గ్రామస్థులు వాపోయారు.

## బిజెపిని అడ్డుకునే శక్తి కాంగ్రెస్‌కే ఉంది

- కెసిఆర్ ఈ దుస్థితికి రావడానికి కారణం పల్ల రాజేశ్వర్ రెడ్డి
- కడియం కావ్యను వరంగల్ ఎంపీ అభ్యర్థిగా గెలిపించండి
- విలేకరుల సమావేశంలో స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 02 (జనం సాక్షి) :** బిజెపిని అడ్డుకునే శక్తి కాంగ్రెస్ పార్టీకి ఉందని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు ఈ మేరకు హనుమకొండలోని ఆయన నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ముందుగా కడియం కావ్య మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించినదుకు కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ, డిప్ దాస్, రేవంత్ రెడ్డి కి అందరికి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి గా ప్రకటించినదుకు ధన్యవాదములు తెలిపారుమా నానా లాగే పేరు తెచ్చుకునేందుకు ప్రయత్నం చేస్తాను అన్నారుపార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు దీవించాలని కోరుకుంటున్నాను అని కావ్య అభ్యర్థించారు అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఆహ్వానం మేరకు ఏఐసీసీ, పిసిసి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టులో చేరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేయడానికి అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అధినేతలకు కృతజ్ఞతలు తెలిపారుమా పైన నమ్మకం ఉంచి అవకాశం మిగతా 2లో..

## అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

- ఎన్నికల్లో డబ్బు మద్యం పంపిణీపై పటిష్టమైన నిఘా ఉండాలి
- జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్, వ్యయ నోడల్ అధికారులు, వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, మానిటరింగ్ సెల్, కాల్ సెంటర్, స్టాటిక్ సర్వే లైన్స్ బృందాలు, వ్యయ మానిటరింగ్ సెల్ బృందాలు తహసిల్దారులు, ఎంపీడీవోలు, సెక్టార్ అధికారులు, నోడల్ అధికారులతో పార్లమెంట్ ఎన్నికల మిగతా 2లో..

# నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడవడానికి బిజెపిలోకి వచ్చా

- గతంలో ఎంపి గా ములుగు అభివృద్ధికి ఎంతగానో కృషి చేశా
- బిజెపి ఎంపి అభ్యర్థి సీతారాం నాయక్..

ఏటూరునాగారం, ఏప్రిల్ 02(జనంసాక్షి) : ఏటూరునాగారం వై జంక్షన్ వద్ద బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల అధ్యక్షుడు గాడిచర్ల రాజశేఖర్ అధ్యక్షతన ఎంపి ఎన్నికల పై సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి పార్టీ మహబూబాబాద్ ఎంపి అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ బిజెపి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ఎంపి అభ్యర్థి సీతారాం నాయక్ మాట్లాడుతూ తాను పేద ప్రజలకు అండగా ఉండడానికి ప్రధాని నరేంద్ర మోడీ అడుగు జాడల్లో




నడవాలని బిజెపి పార్టీ లోకి వచ్చాను అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది ఏమీ లేదు బిజెపి పార్టీ తోనే దేశం ఎంతో అభివృద్ధి దిశగా వెళ్తుందని, రాబోయే ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ లో బిజెపి పార్టీ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించడానికి బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని అన్నారు. నేను గెలిచాక మన ప్రాంత అభివృద్ధి జరిగేలా కృషి చేస్తానని ఏటూరునాగారం మండలం లో ఉన్న సమస్యలు అన్ని పరిష్కారం చేస్తాను అన్నారు. నేను గతం లో ఎంపి గా ఉన్నప్పుడు 40 పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొని మన ప్రాంతం గురించి ఎన్నో ప్రశ్నల తో ప్రశ్నించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ మూసుకు శ్రీనివాస్, కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాడీ రామరాజు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గండపల్లి సత్యం, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్, నాయకులు వెంకటేశ్వర్లు, కర్ల సంపత్, గద్దల ప్రణయ్, పరిదెల శ్రీను, యానాల చంద్రారెడ్డి, మనోహర్, శివ, గంగ, చక్రి, ప్రేమలత,గద్దం సత్యం, మమత, నిర్మల, మాదరి కృష్ణ, ఎలకపల్లి శ్రీనివాస్, బొల్లె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై కలెక్టర్‌కు వినతి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి) : రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా, పట్టణ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి వేడుకలను గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న 30 సంవత్సరాలు బడుగు బలహీన వర్గాల కుల మతాలకు అతీతంగా సుపరి పరిపాలన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బుర్ర కుమారస్వామి, తాటి అశోక్, పులి వేణుగోపాల్, సమ్మయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులుగా సామల తిరుపతి రెడ్డి



రేగొండ, ఏప్రిల్ 02 (జనం సాక్షి) : ఉమ్మడి రేగొండ మండలం ప్రెస్‌క్లబ్ గౌరవ సలహాదారులుగా సామల తిరుపతి రెడ్డి (ఆంధ్రజ్యోతి) నియమించినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్టేం కోటి లింగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కోటి లింగం మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం అందరం కలిసి కట్టుగా పని చేసేందుకు కృషి చేద్దాం అని అన్నారు. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటేష్, ఉపాధ్యక్షులు బండి కమలాకర్, కోశాధికారి రహీమ్ పాషా, సంయుక్త కార్యదర్శి అంబాల రవీందర్,కార్యవర్గ సభ్యులు బోయిని రాజు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

టేకుమట్ల, ఏప్రిల్02 (జనంసాక్షి) మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు నేరెళ్ళ రామకృష్ణ గౌడ్ హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 16వ శతాబ్దం నాటి బాహుబలి విప్లవ యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని



అన్నారు.400 ఏళ్ళు దాటిన ఆయన పేరు తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.తెలంగాణ బహుజన ఆత్మగౌరాన్ని ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని ఆయన ఆశయాలు కొనసాగిస్తూ గౌడ కులస్తులు ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,పెరుమండ్ల క్రాంతి గౌడ్,రంజిత్ గౌడ్,ప్రభాకర్ గౌడ్,ఇంద్రసేన గౌడ్,విగ్నేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

నిర్వహణపై కలెక్టర్, ఎన్నికల అధికారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎన్నికల విధులలో ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, వీడియో సర్వేలెన్సు బృందాలు వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, మానిటరింగ్ సెల్, కాల్ సెంటర్, స్టాటిక్ సర్వే లైన్స్ బృందాలు, వ్యయ మానిటరింగ్ సెల్ బృందాలు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహిస్తూ నిష్పక్షపాతంగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జరిగే సభలు, సమావేశాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలు పంపిణీ, వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు వాటికి అయ్యే ఖర్చు వివరాలను నిశితంగా పరిశీలించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలని అన్నారు.

## సర్వాయి పాపన్న స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

- తొర్రూరు జెడ్పీటీసీ మంగళ పెల్లి శ్రీనివాస్

తొర్రూరు ఏప్రిల్ 2 (జనం సాక్షి) : దళిత సింహం తొలి తెలుగు బహుజన చక్రవర్తి మొగలాయి పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దక్షిణ భారత పోరాట యోధుడు వీరుడు పీడిత వర్గాల నాయకుడు గోల్కొండ కోటను హస్తగతం చేసుకొని గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగరవేసిన గెరిల్లా పోరాట యోధుడు బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం అని తొర్రూర్ మండల జెడ్పిటిసి%డ% మహబూబాబాద్ జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ గోపా నాయకులు పెదగాని సోమయ్యగౌడ్ శామకూరి ఐలయ్య గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతిని అమరవీరుల స్థూపం ప్రక్కనగల సర్దార్



సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం దగ్గర తొర్రూర్ మండల గౌడ పరపతి సంఘాలు, కంఠమహేశ్వర పరపతి సంఘం మరియు గోపా సంయుక్తంగా గోపా మండల అధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించిన314 వ వర్ధంతి కార్యక్రమంలో వీరు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## బిజెపిని అడ్డుకునే శక్తి కాంగ్రెస్‌కే ఉంది

ఇచ్చినందుకు, నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మాకు వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుంటా అన్నారుకాంగ్రెస్ పార్టీ లో చెరడానికి అనేక కారణాలు ఉన్నయి.గత పెద్దేళ్ళు గా బీజేపీ ప్రజా స్వమ్యాన్ని అపహాస్యం చేస్తున్నదీ.ప్రజా స్వామ్యంగా ఏర్పడిన ప్రభుత్వం ఇది కేసులను ఉపయోగించుకొని కూలదొస్తుంది అని ఎమ్మెల్యే శ్రీహరి వివరించారుప్రతిపక్షం లోని ఉన్న వ్యక్తి పై సిబిఐ కేసు ఉంటె బీజేపీ లో చేరగానే పోతాయి అన్నారుదళితుల పైన దాడులు జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి విసింది.ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అని నన్ను ప్రజలు గెలిపించారు.ప్రతి పక్షంలో ఉండినందుకు ఆవేదన ఉండే.దేవదుల ప్రాజెక్ట్ అభివృద్ధి చేయవలసి ఉంది.రాష్ట్రా ప్రభుత్వం సహకారం తీసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అన్నారు. నియోజకవర్గం లో డిగ్రీ కాలేజీ లేదు, ఒక హాస్పిటల్ లేదు. తాగు నీరు సాగు నీరు లేదు ఇవి అన్ని జరగాలనే కాంగ్రెస్ లో చేరాను. పాలకుర్తి నియోజకవర్గం 100కోట్లతో అభివృద్ధి చేసి ని మనుమరాలు వయసు ఉన్న వారితో ఓడిపోయావు సిగ్గు అనిపిస్తలేదా నీకు అన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి నిప్పు తొక్కి నట్టు మాట్లాడుతున్నాడు...కెసిఆర్ ఈ దుస్థికి రావడానికి పల్లానే..నేను అడుగుతున్న పల్లాను నేను ఎక్కడ తప్పు చేసాను అని ఎన్నికల ముందు చెప్పాలిఆరోపణలు చూపెట్టకుంటే జనగామ చౌరస్తా లో బట్టలు ఉడ దీసి నిలపెడుతాం అని హెచ్చరించారు. మానుకొండూర్ అయన మాట్లాడుతున్నాడు మనుకొండూరు ప్రజలు పండబెట్టి తొక్కినారు..విషం పెట్టుకొని మాట్లాడుతున్నారు.పార్టీ నుండి డబ్బులు తెచ్చుకున్న అని దుష్ప్రచారం చేస్తున్నారు... నేను సవాల్ చేస్తున్న మీరు నిరూపిస్తే రాజకీయాలనుండి తప్పుకుంటా.మీ అందరి చరిత్రలు తెలుసు నేను బయట పెడితే తిరగలేరు.కానీ నేను బయటపెట్టను.మీరు గుర్తించిన ఆస్తులను చూపెడితే ప్రభుత్వం నికి రాసి ఇస్తా.. నిండు మనస్సుతో డాక్టర్ కడియం కావ్య ను దీవించాలని వరంగల్ ఎంపీ గా గెలిపించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభ్యర్థించారు.

## చుక్కల్లో చంద్రుడు.. చల్లగరిగ చంద్రబోస్..

శివాలయం పక్కన గల గ్రంథాలయ పాత భవనాన్ని నేలమట్టం చేయించారు. గత 2023 అక్టోబర్ 20న గ్రామ ప్రముఖుల సమక్షంలో గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి చంద్రబోస్ చేతులమీదుగా భూమి పూజ చేశారు.

**అత్యాధునిక హంగులతో రూపుదిద్దుకుంటున్న భవనం..**

చల్లగరిగలో గ్రంథాలయ భవన నిర్మాణంలో చంద్రబోస్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, అత్యాధునిక హంగులతో భవనాన్ని నిర్మిస్తున్నారు. సుమారు రూ.30లక్షల అంచనా వ్యయంతో రెండు అంతస్థుల భవనం నిర్మిస్తున్నారు. ఎప్పటికప్పుడు భవన నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకుంటూ యుద్ధప్రాతిపదికన పనులు చేయిస్తున్నారు. చంద్రబోస్ చదువుకునే రోజుల్లో స్థానిక శివాలయంలో జరిగే భజన పాటలు వింటూ, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న బాల సాహిత్యం తదితర పుస్తకాలను చదవడం వల్లనే తనకు పాటలు రాయడం అలవాటుగా మారిందని ఆ పాటలతోనే సినీ పరిశ్రమలో అవకాశం లభించిందని తరుచూ చెబుతుండేవారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని చంద్రబోస్ నలుగురికి ఉపయోగపడేలా ఆదర్శనీయంగా గ్రంథాలయ భవన నిర్మాణాన్ని నిర్మిస్తున్నారు.

# మతి భ్రమించి మాట్లాడుతున్న బీఅర్ఎస్ నాయకులు

- **వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి సతీష్**



**స్టేషన్ ఘన్ పూర్ , ఏప్రిల్ 02 , ( జనం సాక్షి ) :** కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ నాయకులు ఏంమాట్లాడాలో అర్థంకాక మతిభ్రమించి మాట్లాడుతు న్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కొలి పాక సతీష్ అన్నారు. డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో కొలిపాక సతీష్ మాట్లాడు తూ తెలంగాణరాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ పార్టీకిచెంది న ఎంఎల్ఏలు టీఆర్ఎస్ ప్రభుత్వంలోకి వెళ్ళినప్పున ప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తరపున ఎంఎల్ఏ లు గెలిచి టీఆర్ఎస్ లోకి వెళితే ఎంఎల్ఏ పదవులకు రాజీనామాచేసివెళ్ళాలని అనేకకార్యక్రమాలుచేస్తే పట్టించుకోని బిఆర్ఎస్ నాయ కులుఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోకి దానంనాగేందర్, కడియం శ్రీహరి,కాంగ్రెస్ పార్టీ లోకి వస్తే వారి ఎంఎల్ఏ పదవులకు రాజీనామా చేయాలని స్పీకర్ కి పిర్యాదు చేయడం నీతినిజాయితీఉంటే పదవులకు రాజీనామా చేయాలని హరీష్ రావు,ఎర్రబెల్లి దయాకర్ రావు,పల్లా రాజేశ్వర్ రెడ్డి అనడం సిగ్గుచేటని వారికిమతి భ్రమించి మాట్లాడుతున్నారని,వారు చేస్తే సంసారం కాంగ్రెస్ చేస్తే వ్యభిచారమా అనిఆయన ప్రశ్నించారు.మీకు ఒక నీతి మాకొక నీతా అనిఅన్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావుని పాలకుర్తి నియోజాక వర్గంలో ఓడించిన సిగ్గు రాలేదని ఎంఎల్ఏ గా గెలువని ఎర్రబెల్లి వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని ఒడిస్తానని చెప్పడం చూస్తే జాలేస్తుంద ని అన్నారు. నేను పార్టీ మరతనా అని టీడీపీలో ఉన్న ప్పుడు చెప్పి టీఆర్ఎస్ అక్కరకు రాని పార్టీ అని చెప్పి టీఆర్ఎస్ లోకి వెళ్ళింది వాస్తవంకాదా ఎర్రబెల్లి దయా కర్ రావు నీకు దమ్ముంటే బీఅర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని సవాల్ చేస్తున్నాం అని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎంఎల్ఏ లుగా గండ్ర వెంకటరమణారెడ్డి, రెడ్యానాయక్ గెలిచి టీఆర్ఎస్ లోకి వచ్చినప్పుడు ఏం చేశారు.మీరు చూపిన దారిలో నే మరికొంత మంది ఎంఎల్ఏ లు రేవంత్ రెడ్డి నాయ కత్వములో దాదాపు 20 మంది ఎంఎల్ఏ లు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షి తులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. గతం లోనే సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వస్తానుఅని చెప్పి కాంగ్రెస్ పార్టీని అధికారంలో కి తెచ్చారని బిఆర్ఎస్ పార్టీని త్వరలోనే భూ స్థాపితం చేస్తాడని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో భూ కబ్జాలు, ఫోన్ ట్యాపింగ్ ,లిక్కర్ మాఫియా నేపథ్యంలో టీఆర్ఎస్ పార్టీలో ఎవరు ఉందరని బిఆర్ఎస్ తరపున గెలిచిన ఎంఎల్ఏలు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరుతారని,కేసీఆర్, కేటీఆర్ ఇద్దరు తప్ప ఎవరు మిగలరని వారు కూడా అవినీతి చేసిన పనులపై జైల్లో చిప్ప కుడు తింటారని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు ఇంకొకసారి ఇలాంటి చౌకబారు మాటలుమాట్లాడటం మానుకోవాలని త్వర లో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టీ అందరూ కాంగ్రెస్ లో కి వస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కొలిపాక సతీష్,ఈ కార్యక్రమం లో చల్లా తిరుపతి,ఏం శ్రీనివాస్, జె శ్రీనివాస్,మారపాక వెంకటస్వామి, నరేష్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం దాతల కోరిక మేరకు అమ్మఒడి ఎన్జిఒ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతంగా చేపట్టారు. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా నేడు 245వ సారి అన్నదానం చేపట్టారు. నేటి కార్యక్రమం జిల్ కర్ అనిల్ కుమార్ 3వ వర్ధంతి సందర్భంగా వారి భార్య దామెర కవిత ( తహసీల్దార్ ), కొడుకులు – కోడలు అరవింద్ – సుప్రియ, అభిషేక్, కుటుంబ సభ్యులు జిల్ కర్ సంజయ్ కుమార్, ఆశలత – యాదగిరి, శ్రీలత – తిరుపతి రావు, కుటుంబ సభ్యుల పూర్తి సహకారంతో అన్నదానం చేశారు. బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తా పల్లేటూరి బస్టాండ్ నందు యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో దాతలు దామెర కవిత (తహసీల్దార్ ), అరవింద్ – సుప్రియ, అభిషేక్, ఆశలత – యాదగిరి, శ్రీలత – తిరుపతి రావు, శ్రీనివాస్ – జ్యోతి, రవిచంద్, విజయ్ కుమార్, అమ్మ ఒడి సభ్యులు హనుమండ్ల సువర్ణ, అమూల్య, కాందరి ప్రభాకర్, గన్నెవరం తిరుమల చారి, యండి యూసఫ్, చెందుపట్ల లింగమూర్తి, శివ పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షున్ని అభినందించిన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, (జనంసాక్షి) :** ఇటీవల జరిగిన బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయ కేతనం ఎగురవేసిన చిప్ప మనోహర్ ను మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కలిసి అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మనోహర్ ఎన్నిక కావడం మూడోసారి.

## ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**ఖానాపూర్ ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రం పొలిమేరలోని గోదావరి తీరంలో ఈ మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్, ఆత్రం సుగుణలతో పాటు మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ తోట సత్యం, నాయకులు పరిమి సురేష్, బి.రాజేందర్, మైస శ్రీనివాస్, లక్ష్మీపతి గౌడ్, తదితరులు ఉన్నారు.

# వన దేవతలను దర్శించుకున్న సబితా రెడ్డి



**తాడ్వాయి, ఏప్రిల్ 02 (జనం సాక్షి):** తాడ్వాయి మండలం , మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న ఆలేరు సమ్మక్క సారలమ్మ వెంచర్స్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సబిత రెడ్డీ ముందుగా సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందా రాజు లకు ఇష్టమైన కొబ్బరి కాయలు పసుపు కుంకుమ పూలు పండ్లు (బంగారం) బెల్లం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నీలిమ శేషాద్రి, డైరక్టర్ విజయ్ కుమార్ , శ్రీధర్ , వారీ బృందం తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం పూజారులు వారికీ అమ్మవారి ప్రసాదం అందించారు.

## క్షేత్రస్థాయిలో ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఎంఎన్ఓలు

# యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

- **ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ బ్యూరో, మార్చి 2(జనంసాక్షి) :** మంగళవారం నాడు, ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఎంఎన్ఓలు, ఎంఓఎంబీ ఇంజనీర్లు, ఏఈలు, మండల సమాఖ్య అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇచ్చిన ఉత్తర్వుల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఈ రెండు నెలల్లోపు పాఠశాలల మరమ్మతుల పనులను వేగంగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీఓలు పాఠశాలలను సందర్శించి సమస్యలను గుర్తించాలన్నారు. ఈ కమిటీకి చైర్మన్ గా మహిళా సంఘాల అధ్యక్షులు, కన్వీనర్ గా హెడ్ మాస్టర్ ఉంటారని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరకు రూ. 25,000 వరకు సంబంధిత సంఘాల ద్వారా అందిస్తామని, రూ. 25,000 నుంచి రూ. లక్ష వరకు ఎంపిడిఓలు ఆమోదించవచ్చని, రూ. లక్ష పైబడిన వాటికి జిల్లా కలెక్టర్ ఆమోదిస్తారని చెప్పారు. అదే విధంగా మండల స్థాయిలో సమావేశాలను నిర్వహించాలని సూచించారు. నిరంతరం తాగునీటి సరఫరా అందించాలి. మిషన్ భగీరథ కు సంబంధించి వేసవి కాలం దృష్ట్యా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలన్నారు. తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరుకు ఇబ్బంది లేకుండా మరమ్మతు పనులను చేపట్టాలని, మండల ప్రత్యేక అధికారి రెండు గ్రామ పంచాయతీలను, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రెండు గ్రామాలను సందర్శించి, పరిశీలించాలని వివరించారు. తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించి, ధృవీకరణ రిపోర్టును ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఈ సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీపిఓ వినోద్ కుమార్, డీఆర్డీఏ మొగులప్ప, డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్, డీఈఓ రాము, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఎంఎన్ఓలు, ఎంఓఎంబీ ఇంజనీర్లు, ఏఈ లు, మండల సమాఖ్య అధ్యక్షులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థికి ప్రీమియర్ సిఓఈలో సీటు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థి ప్రథం పాండే ప్రతిష్టాత్మకమైన సిఓఈ లో సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్ జిన్ని కొరియన్ తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ (సిఓఈ) లలో వచ్చే విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ అడ్మీషన్స్ కోసం రెండు దశల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షా ఫలితాలను సంస్థ శనివారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో సెయింట్ మెర్రీ బెల్లంపల్లి విద్యార్థి విజయ దుందుభీ మోగించారు. ఏకంగా జనరల్ క్యాటగిరిలో సీటు సాధించి తమ సత్తాను చాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రీమియర్ (స్టేట్) సిఓఈ లైన షేక్ పేట సిఓఈలో అడ్మిషన్లకై విడుదల చేసిన ఫలితాల్లో సీటు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తీవ్రమైన పోటీని నెగ్గుకొని సీటు సాధించి తమ సత్తా చాటడం అభినందనీయమని ప్రిన్సిపల్ అభినందించారు.

## రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన..



**జయశంకర్ భూపాల పల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం ధర్మరావుపేటలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం మంగళవారం కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దయ, కరుణ, కటాక్షలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ప్రేమ భావంతో మెలగాలని, ఒకరినొకరు మంచి కోరుకోవాలని అన్నారు. ఈ దేవాలయం అభివృద్ధికి తన వంతుగా నిధులను ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# పోలీసుల కార్డెన్ సర్చ్

## గుడుంబా స్థావరం ధ్వంసం



**చెన్నూర్ ఏప్రిల్ 02 (జనం సాక్షి)** రామగుండం పోలీస్ కమిషనర్ మరియు మంచి ర్యాల డిసి పి ఆదేశాల మేరకు మండలంలోని కన్నె పల్లి బుద్ధారం గ్రామంలో సిఐ రవీందర్ పోలీసుల బృందంతో గార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో సరైన వాహన పత్రాలు లేని 21మోటార్ సైకిల్ వాహనాలు మూడు ఆటోలు ఒక టాటా ఏసీ వాహనాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగిందని, అలాగే రెండు గ్రామాలలో గుడుంబా స్థావరాలు గుర్తించి నాటు సారా తయారీకి కావలసిన పరికరాలను పదార్థాలను ధ్వంసం చేసి 15 లీటర్ల నాటు సారా మరియు 10 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది అని అన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అందరూ గ్రామాలలో ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కన్నెపల్లి మరియు బుద్ధారం నక్సలైట్ ప్రభావిత ప్రాంతం గ్రామాలైనందున నక్సలైట్ల ప్రసంగాలకు ప్రభావితం కాకుండా ఉండాలని అలాగే మీ పిల్లలను మరింత చదివించి ఉద్యోగాలు పొందే దిశగా వారిని ప్రోత్సహించాలని, పిల్లలను మరింతగా ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు పొందేలా చదివించాలని మీలా మారకుండా నాటు సారా మరియు గంజాయి కి యువత బానిస కాకూడదు అని ఎటువంటి సమాచారం ఉన్న అపరిచిత వ్యక్తులు కనబడిన సమాచారం అందించాలని గుడుంబా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి మీ వంతు పాత్ర పోషిస్తే మా వంతు సహకారాన్ని ఎల్లవేళలా అందిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సి ఆర్ పి ఎఫ్ బలగాలు ఆయా గ్రామాల యువకులు పెద్దలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

## చైర్మన్ రాజురా సత్యం



**ఖానాపూర్ ఏప్రిల్ 02 (జనంసాక్షి)** మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కా రానికి కృషి చేస్తామని చైర్మన్ రాజురా సత్యం అన్నారు. మంగళ వారం మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులో బోరు పునరుద్ధరించిన స ందర్భంగా ఆయన మాట్లా డారు. త్రాగునీటి సమస్య ఉందని కౌన్సిలర్ కిషోర్ నాయక్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన చైర్మన్ సిబ్బందితో కాలనీకి వెళ్లి చెడిపోయిన మోటార్ ను బదలాయించి త్రాగునీటి సరఫరా యధావిధిగా కొనసాగేలా చూశారు. కాలనీవాసులు చైర్మన్, కౌన్సిలర్ ల తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. చైర్మన్ వెంట కమిషనర్ మనోహర్ గౌడ్, ఏఈ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, తదితరులు ఉన్నారు.

## పెండ్యాల జయశ్రీకి ద్వాదశ జ్యోతిర్లింగ కాశి విశ్వేశ్వర అవార్డు




**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 02 (జనం సాక్షి)** హనుమకొండలోని హంపి నాట్య కళానిలయం ప్రిన్సిపాల్ పెండ్యాల జయశ్రీ కి ప్రతిష్టాత్మకమైన ద్వాదశ జ్యోతిర్లింగ కాశీ విశ్వేశ్వర అవార్డును ప్రదానం చేశారు. సోమవారం భువనగిరిలో శ్రీ వాగ్దేవి విద్యా సంగీత కళా నాట్య సంస్కృతి సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర యాదవ్ ఈ అవార్డులు ఆమెకు అందజేశారు. ఆమెతోపాటు 20 మంది శిష్య బృందానికి నాట్య రవలి అవార్డును అందజేశారు. అవార్డు అందుకున్న జయశ్రీ ని, వారి శిష్య బృందాన్ని పలువురు అభినందించారు.

# బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి




**భైంసా మార్చ్ 02 జనం సాక్షి** నిర్మల్ జిల్లా భైంసా లోని గురుకృపా వొకేషనల్ జూని యర్ కళాశాలలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ, వర్ధంతిని తెలంగాణా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమములో తెలంగాణా గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్. ముష్కమ్ రావ ఁకృష్ణ గౌడ్. మాట్లాడుతూ .. మొగల్ పాల కుల పెత్తనాన్ని ప్రశ్నించి మొగల్ పాలనకు వ్యతిరేకంగా దళిత బహు జను లను తమ నాయకత్వంలో ఏకం చేసి రాజ్యాధికార పోరాటాన్ని కొనసాగించిన దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. దొరలు భూస్వాములు ను ఎదుర్కోవడానికి మొదటగా తన సొంత ధనాన్ని ఖర్చు పెట్టి ఆయుధాల్ని సమకూర్చడానికి అనగారిన కులాలను ఐక్యం చేసి సైనికులుగా మలుచుకున్నాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నాయకత్వంలో దళిత బహుజనులు ఐక్యంగా నిలిచి భూస్వాముల మీద పోరాటం చేసి విజయం సాధించారు భారతదేశ చరిత్రలో ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో దళిత బహుజన రాజ్యాధికారం సాధించవచ్చని మొట్టమొదటిసారిగా నిరూపించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ .మొగల్ పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించి రాజ్యస్థాపన చేసిన ఒక యోధుడు రాచరిక వ్యవస్థ నీడలు జమీందార్లు జాగీర్దార్లు అరాచకాలను తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడానికి కత్తిపట్టిన వీరుడు ఆసామాన్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఖిలాషాపూర్ కేంద్రంగా చేసుకొని మొగల్ సామ్రాజ్యాన్ని నిజాం ప్రభుత్వాన్ని సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఒక సామాన్యుడు అణగారిన వర్గాలకు లందరికీ ఆయుధాలుసమకూర్చుకొని తను పని చేయకుండా మొగల్ చక్రవర్తులను ఎదురించిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. గోల్కొండ కోటపై బహుజన జెండాను ఎగురవేసిన బహుజన వీరుడు . దళిత బహుజన మైనారిటీ లతో కలిసి ప్రజారాజ్యాన్ని నిర్మించిన మరాఠా యోధుడు ఛత్రపతి వీర శివాజీ కి సమకాలికుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్తన స్నేహితులైన చాకలి సర్వన మంగలి మాసన్న ,కుమ్మరి గోవిందు, జక్కుల ,దూదేకుల పేరు తో కలిసి చుట్టూ జరుగుతున్న విషయాలు చర్చించి అని వారిని వర్గాలతో దండు కట్టి మోగించి మొగలు చక్రవర్తుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన సామ్రాట్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. యుద్ధ విద్యలు ఆరితేరిన సైన్యాన్ని సమకూర్చుకున్న పాపన్న ఖిలాషాపూర్ కేంద్రంగా రాజ్యపాలన చేస్తుండడంతో ఈ ప్రాంతాల నుంచి సైన్యాన్ని యుద్ధ విద్య నేర్పి ఢిల్లీ బాదుషా మొగల్ చక్రవర్తుల పై యుద్ధానికి సిద్ధమైన సామ్రాజ్యాన్ని ఓడించి గోల్కొండ కోట పై జెండా ఎగురవేసి రాజు గా కొనసాగిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. పాపన్న దాదాపు 30 ఏళ్ల వివిధ ప్రాంతాల పై తన ఆధిపత్యాన్ని కొనసాగించి నల్గొండ జిల్లాలోని భువనగిరి వరంగల్ ప్రాంతములోని తాటికొండ కొలనుపాక ప్రాంతంలోని కొలనుపాక చేర్యాల కరీంనగర్ వేములవాడ హుజూరాబాద్ హుస్నాబాద్ ప్రాంతాలను తన ఆధిపత్యంలోకి తెచ్చుకొని గోల్కొండ కోటను పరిపాలన చేసిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ .బహుజన కులాలు సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో మన భారత రాజ్యాంగము కల్పించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అసమానతలను రుపుమాపటానికి పోరాటాలు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముధోల్ నియోజకవర్గం అధ్యక్షులు పండితరావు పటేల్, భైంసా పట్టణ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ ముత్యప్వర్ మహిపాల్, మున్నూరు కాపు మిత్రమండలి అధ్యక్షులు పెండపు కాశీనాథ్, ప్రముఖ కవి జాదవ్ పుండలికరావు, జిల్లా గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుధ గోని శ్రీనివాస్ గౌడ్ , కోశాధికారి కొండ సత్యనారాయణ గౌడ్, ప్రేమానంద్ ,విఠల్ పాల్గొన్నారు

# ఇద్దరు నకిలీ నక్సలైట్లు అరెస్ట్

## వివరాలు వెల్లడించిన హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 02 (జనం సాక్షి)** నక్సల్ పేరు బెదిరింపులు పాల్పడుతున్న ఇద్దరు నకిలీ నక్సలైట్లు ను హనుమకొండ, సిసిస్ పోలీసులు సంయుక్తముగా కల్సి అరెస్ట్ చేసారు.ఈ అరెస్ట్ కు సంబందించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూగత నాలుగు రోజుల క్రితం భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు చర్ల శబరి ఏరియా కమిటీ సిపిఐ మావోయిస్ట్ కమెండర్ దేవన్న పేరున గుర్తు తెలియని వ్యక్తి ఎన్ ఎస్ ఆర్ గ్రూప్ వారికి, హజార హాస్పిటల్ మరియు దీపక్ స్కిన్ క్లినిక్ హాస్పటల్ లకు లెటర్ ఇచ్చి ఇందులో పాలను ఎక్కువ ధరకు అమ్ముతున్నారని, రోగుల ప్రాణాలతో తో చెలగాటం ఆడుతూ, డబ్బులు అధిక మొత్తంలో దోచుకుం టున్నారని అందుకు ఎన్.ఎస్.ఆర్ గ్రూప్, హాస్పటల్ వారిని ఆస్తుల వివరాలు మరియు భూమి పత్రాలు ఇంటి స్థల పత్రాలు హాస్పిటల్ లైసెన్సు మరియు డబ్బులు పట్టుకొని చర్చకు రావాల్సిందిగా మరియు ఈ విషయాన్ని పోలీసు వారికి తెలియ పరచినచో ఈడి, సిబిఐ వారికి పట్టిస్తామని లేకుంటే మా నక్సలైట్ చేతిలో చచ్చిపోతారని బెదిరించగా ఈ విషయంలో ఎన్ ఎస్ ఆర్ గ్రూప్ వారు, హాస్పిటల్ వారు వారి వారి పోలీస్ స్టేషన్ పరిదిలో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీస్ వారు దర్యాప్తు చేస్తూ, ఈరోజు ములుగు రోడ్డు లో ఉన్న హనుమాన్ జంక్షన్ వద్ద వాహనాల తనికి చేస్తుండగా ఈ క్రింది వారు పట్టుబడి నేరం ఒప్పుకున్నారు నేరస్తుల పేర్లు ఇలా ఉన్నాయి1) దాసరి శ్రీకాంత్, తండ్రి: బుచ్చ య్య, వయస్సు: 25 సంవత్సరాలు, కులం: యాదవ, వృత్తి: ప్రైవేటు ఉద్యోగి, గ్రామం: గొల్లపల్లి గుండ్లపాడు మండలం: నల్లబెల్లి, జిల్లా: వరంగల్2) బాలిని మహేష్, తండ్రి: చంద్రం, వయస్సు: 31 సంవత్సరాలు, కులం: పద్మశాలి, వృత్తి: బిజినెస్, కరిమా బాద్, వరంగల్.పై నెరస్థుల నుండి స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు: ఈ నేరస్తుల నుండి ప్యాడ్ ఫోన్, 70- మావోయిస్ట్ పేరున ఉన్న ఖాళీ లెటర్ ప్యాడ్ పత్రాలు, 1- మోటార్ సైకిల్. స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారుఈవిషయంలో హనుమకొండ ఏసిపి ప్రజలను ఉద్దేశించి వచ్చినప్పుడు భయపడకుండా నేరుగా పోలీస్ వారిని వారిని పట్టుకుని తగు చర్యలు తీసు కోబడుతుంది అని తెలి పడంతో పాటు నింది తులను పట్టుకో వడం ప్రతిభకన బరిచిన హనుమకొండ, సి సి ఎస్, హను మకొండ అధికారులు,సిబ్బందినిఏసీపీఅభినందించారు

# పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ ది మూడో స్థానమే

## వినయ్ భాస్కర్ లాగా నేను అరాచకాలు చేయను

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 2 (జనం సాక్షి)** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీదిచేస్తా మూడో స్థానమే అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ లోని ఒక హోటల్లో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆరెస్ పదేళ్ళలో చేయని పనులు 4 నెలల్లో చేసిందన్నారు.నీళ్లు,నిధులు, నియామకాల పేరుతో సెంటిమెంట్ డ్రామా చేశారన్నారు. మాజీ మంత్రులు హరీష్ రావు,కేటీఆర్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు అన్నారు. గత ప్రభుత్వం కుంభకోణాలతో నడిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నికార్సైన ప్రజాపాలన అందిస్తుందన్నారు. కాజిపేట్ రైల్వే స్టేషన్ కు రావాల్సిన వనరులు తరలిపోతున్నాయి...బిఆరెస్ పాలనలో ఓరుగల్లు పై పెద్ద ఎత్తున కుట్ర జరిగింది అన్నారు3నెలల్లో నయీమ్ నగర్ నాల పనులు పూర్తి చేస్తాం అని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తెలిపారు. బిఆరెస్ పార్టీ ఆఫీస్ స్థలం ప్రభుత్వానికి అప్పజెప్తా అభివృద్ధి చేస్తూనే బి ఆర్ ఎస్ చేసిన పాపాలు ప్రజాలముందు పెడుతా అన్నారు. మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ లాగా తాను అరాచకాలు చేయను అన్నారు. కాజిపేట్ క్రూ కంట్రోల్ కోసం ఆమరణ నిరాహారదీక్ష చేస్తాన ని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చెప్పాడు. ఈ విలేకరుల సమావేశంలో పలువురు కాంగ్రెస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన ఉండాలి

## గుర్తుతెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా

## సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన సిపి



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 02 (జనం సాక్షి)** వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ప్రారంభించారు. రోజు రోజుకి పెరిగి పోతున్న సైబర్ నేరాలను నియంత్రించేందుకుగాను రాష్ట్ర పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధ్వర్యంలో రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగానే వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ కైమ్ పోలీస్ స్టేషన్‌ను ఎర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయి ముందుగా సైబర్ పోలీస్ క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలో పండ్ల మొక్కను నాటారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో కల్సి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించి సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన తప్పనిసరిగా వుండాలని, సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడవద్దని, అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులతో తమ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకొవడం, అలాగే మీ సెల్‌ఫోన్లకు వచ్చే లింక్‌లను క్లిక్ చేయడం లాంటివి చేయవద్దని. ఇకపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరానికి సంబంధించి సైబర్ నేరగాళ్ళ చేతిలో ఏవరు మోసపోయిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్‌లోను ఫిర్యాదు చేయవచ్చని. ముఖ్యంగా సైబర్ బాధితులు సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని. నూతనం ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్ నందు ఒక ఏసిపితో పాటు ఒక ఇన్స్‌స్పెక్టర్, ఇద్దరు చోప్పున ఎస్.ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు, ఎనిమిది మంది కానిస్టేబుళ్ళు సైబర్ నియంత్రణతో పాటు,దర్యాప్తు విధులు నిర్వహిస్తారని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్స్‌గా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సెల్‌ఫోన్‌తో పాటు సిమ్ కార్డులను అందజేసారు.ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్, అబ్దుల్‌బారీ, ట్రైనీ ఐపిఎస్ అధికారులు, అంకిత్, శుభంనాగ్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ ఏసిపి విజయ్‌కుమార్, ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్‌తో పాటు ఇతర విభాగాలకు చెందిన ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐలు, సిబ్బంది పాల్గోన్నారు.



# కొంతమంది స్వార్ధ ప్రయోజనం కోసం మమ్ములను అరిగోసా పెడుతున్నారు



**లింగాల ఘనపురం, ఏప్రిల్02(జనంసాక్షి):-**లింగాల ఘనపురం మండలం నెల్లుట్ల గ్రామంలో ఉన్న సర్వే నెం.188,1 89,190, 191 ,193 లో సుమారు 20 ఎకరాల్లో దాదాపు300 కి పైగా గల ప్లాట్లు కొన్న బాధితులు తమకు న్యాయం చేయాలని మంగళవారం జన గామ సూర్యాపేట రహదారి యందు ఆందోళన వ్యక్తం చేశారు. అంతకుముందు లింగాల ఘనపురం తహశీల్దార్ ఆధ్వర్యంలో నెల్లుట్ల బైపాస్ యందు ఎఫ్ టి ఎల్ సంబంధించి సర్వే చేస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ప్లాట్లు కొన్న బాధి తులు మీడియా తో మాట్లాడుతూ మేము గత కొన్ని సంవత్సరాల క్రితం కొన్నామని, చాలా కష్టపడి ఇబ్బందులు పడి మా పిల్లల భవిష్యత్ కోసం వారి బంగారు జీవితం కొరకు రూపాయి రూపాయి పోగు వేసుకుని కొన్నామని ఇప్పుడు మా ప్లాట్లు కొంత మంది స్వార్ధ రాజకీ యాల కోసం మాకు చాలా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నాం- వినయ లత, ఎమ్మార్వోనెల్లుట్ల గ్రామం చెరువు ప్రాంతంల సంబంధించింది మాత్రమే సర్వే జరుగుతుంది అని, పూర్తి సమాచారం రావాల్సి ఉంది.

# బిజెపి మండల నూతన కమిటీ ఎన్నిక



**బచ్చన్నపేట ఏప్రిల్ 2 ( జనం సాక్షి)**భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండల నూతన కమిటీని మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నియమించడం జరిగిన ది.ప్రధాన కార్యదర్శులుగా మిన్నలపురం జలంధర్ , కందుకూరి నవీన్. బీజేవైఎం మండల అధ్యక్షునిగా బంగారు మహేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షునిగా గంగిశెట్టి శ్రీనివాస్. కిసాన్ మోర్చా మండల అధ్యక్షునిగా నీల కనకయ్య.ఎస్సీ మోర్చా మండల అధ్యక్షునిగా జంధ్యాల సురేష్ లను ఎన్నుకోవడం జరిగిందని నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బేజాడి సిద్ధులు, జిల్లా కార్యవర్గ సభ్యులు శీలం కోటి రాజు , మండల నాయకులు సీత రాములు,జూకంటి గణేష్ , బిజెపి సోషల్ మీడియా కో కన్వీనర్ గద్దరాజు, మరియు నాయకులు కక్కెర్ల గణేష్,నారాయణ,రాములు, రాంబాబు,మధుసూదన్ రెడ్డి, భాస్కర్,చంద్రమౌళి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్ కి సన్మానం




**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్02 (జనం సాక్షి)** వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన తీగల. జీవన్ గౌడ్ గారునూతనంగా వరంగల్ జిల్లా కోర్టు ఆవరణలో అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా శేర్ల అనిల్ కుమార్ వరంగల్ బార్ అధ్యక్షులుగా ఎన్నికైన తీగల. జీవన్ గౌడ్ ని శాలువా మరియు పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ నన్ను ఆదరించి, అభిమానించి, ఎంతో నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్క న్యాయవాదికి కృతజ్ఞతలు తెలియజేశారు. పదవులు అలంకారప్రాయంగా కాకుండా అంకితభావంతో పనిచేస్తూ న్యాయవాదుల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తానని తెలిపారు. కోర్టులో నెలకొన్న సమస్యలతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు పాటుపడతానన్నారు. అలాగే రాబోయే రోజుల్లో జూనియర్,సీనియర్ మరియు మహిళా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. అలాగే కోర్టులో బార్ , బెంచ్ నడుమ సత్సంబంధాలను కొనసాగిస్తూ కక్షితరులకు న్యాయ సేవలు అందిస్తానన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది అల్లం. నాగరాజు ,శామంతుల. శ్రీనివాస్, . ఆనంద్ మోహన్, గుండ్రాతి శ్రీధర్, బొమ్మ. నాగరాజు, పరమేశ్వర్, సుభాష్, రాచర్ల. సురేష్,పొలస. శివ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులవారు నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి న్యాయవాదికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జంతువుల దాహాన్ని తీర్చడానికి నీటి తొట్టెను

## ఏర్పాటు చేసిన అధ్యాపకుడు ఓం ప్రకాష్



**భైంసా మార్చ్ 02 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,సేవే లక్ష్యం ప్రేమే సత్వరం అనే మాటను నిలబెట్టుకుంటూ. గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణంలో భైంసా కు చెందిన కామర్స్ అధ్యాపకుడు డా. ఓంప్రకాష్ ఔదవ్ “కొండముచ్చుల, దాహంతో బాధ పడుతుండడం చూసి చలించిపోయి వాటి దాహార్తిని తీర్చడానికి ప్రత్యేక నీటివసతిని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మూగ జీవుల దాహార్తిని తీర్చుటకు ముఖ్యంగా వేసవి కాలంలో ఎన్నో జీవరాసులు దాహార్తితో బాధపడుతుంటాయని అటువంటి వాటి పట్ల కాసిని నీళ్లను ఏర్పాటు చేస్తూ తమతమ ఇండ్ల దాబాలపై, ఇళ్లపైగాని అక్కడక్కడ ఏర్పాట్లు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.యం. సుధాకర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధ్యాపకుడు ఓం ప్రకాష్ ను పలువురు అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది అభినందించారు.

## ప్రతీ కార్యకర్త అభ్యర్థిగా భావించి కంకణ బద్దులై పనిచేయాలి

### బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్

### రేగొండ మండల కేంద్రంలో బస్టాండ్,సులభ్ కాంప్లక్స్ కు హామీ



**రేగొండ,ఏప్రిల్02(జనం సాక్షి)**ప్రతీ కార్యకర్త తానే అభ్యర్థిగా భావించి కంకణ బద్దులై వరంగల్ పార్లమెంట్ గడ్డపై బీజేపీ జెండా ఎగిరేందుకు కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు.మండలం కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ గార్డెన్స్ లో మంగళవారం మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రేగొండ,గోరి కొత్తపల్లి, శాయంపేట మండలాల బూత్ స్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరూరి రమేష్ హాజరై మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వరంగల్ అభ్యర్థిగా అధిష్టానం నా పేరును ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు.ఈసారి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా కాషాయ జెండా ఎగరా వేస్తామనే నమ్మకం మీ అందరిని చూస్తుంటే కలుగుతుందని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు.రేపటి మన తెలంగాణ భవితను మార్చబోతుంది ఈ గెలుపెనన్నారు. ఈ వరంగల్ గెలుపు ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తకు ఉందన్నారు. రేపు మనం గెలవబోయే సీటు ప్రజల గెలుపుగా, భారతీయ జనతా పార్టీ కార్యకర్తల విజయంగా చరిత్రలో నిలుస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరిని కూడా ఈ విజయంలో మనం భాగం చేయాలన్నారు. ప్రతి బూతులోని లబ్ధిదారులను నేరుగా కలిసి వారికి ప్రధాన నరేంద్ర మోడీ అందించిన పథకాలను సహకారాన్ని గురించి వివరించాలని కోరారు. ఈ ఎంపీ సీట్ మనం గెలిస్తే భూపాలపల్లి కి గ్రోత్ కారిడార్ గా చేసి వాణిజ్యపరంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. భూపాలపల్లి జిల్లాలో మహిళలు అధికంగా వెనుకబడి ఉన్నారు. వారికి స్వయం ఉపాధి కింద ఎంఎస్ఎంఈ ల కింద చిన్న మధ్య తరహా వ్యాపారాలకు సహకారాన్ని అందిస్తామని అన్నారు.అలాగే ఓపెన్ కాస్ట్ నిర్వాసితులకు ఇప్పటివరకు నష్టపరిహారాన్ని అందించలేదు వారికి నష్టపరాన్ని అందించే వరకు రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామన్నారు.భూపాలపల్లి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అవకాశం వచ్చిందన్నారు.ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు.అందుకోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై భారతీయ జనతా పార్టీ కోసం కృషిచేయలన్నారు.ఈ రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేయడమే మన ముందున్న ఏకైక లక్ష్యం అన్నారు. ఎంపీ గా గెలిచిన తర్వాత రేగొండ మండల కేంద్రంలో నూతన బస్టాండ్,సు కాంప్లెక్స్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తిరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాపయ్య, వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ఇంఛార్జి డా. మురళీధర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నిశీదర్ రెడ్డి,మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజ మౌళి, పార్లమెంట్ కన్వీనర్ తాళ్ళపల్లి కుమార స్వామి,కో కన్వీనర్ ప్రసాద్ రావు, మోరే రవీ ందర్ రెడ్డి, సాంబయ్య,తిరుపతి, సర్వోత్తం రెడ్డి, సయ్యద్ గాలిఫ్,జున్నుతుల రాజు,పిండి రమేష్ ,నీరటి రంజిత్,అజ్మీరా రవి,బండి శ్రీనివాస్,శివ రాజ్,నరేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన ముధోల్ బి ఆర్ ఎస్ నాయకులు



**భైంసా మార్చ్ 02 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, ముధోల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు కలెక్టర్ కి...వినతి పత్రం సమర్పించారు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతుల కి ఇవ్వాల్సిన 2 లక్షల రుణమాఫీ.మరియు. కరెంటు.కోతల ద్వారా పంట నష్టం ..జరగిన రైతులకి..వెంటనే ఆదుకోవాలి..అలాగే.పంట నష్టానికి.. ప్రభుత్వం అధికా రికంగా ప్రకటించిన బోనస్...నీ వెంటనే..విడుదల చేయాలి..అని డిమాండ్ చేయడం ..జరగింది. ముదోల్ నియోజక వర్గ నాయకులు..Dr కిరణ్ కొమ్రివార్..విలాస్ గాదేవర్ . లొలం శ్యామ్ సుందర్ భైంసా మాజీ మండల ఎంపీపీ.వనిత రాజేశ్వర్ మరియు. ముదోల్ నియోజక వర్గ యువనాయకులు రావులపోశెట్టి.పాల్గొనడం. జరిగింది రైతుల పట్ల నిలుస్తున్న పార్టీ..మన BRSపార్టీ. అని తెలియజేశారు

## ఎన్నికల విధులలో అనుమానాలు ఉంటే శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**కాగజ్ నగర్:2ఏప్రిల్ (జనం సాక్షి)**లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధులలో ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల వివేకానంద డిగ్రీ కళాశాలలో పోలింగ్ అధికా రులు, సహాయ పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), సిర్పూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దీపక్ తివారి, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి సురేష్ తో కలిసి హాజం౯య్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులతో పాటు ప్రతి ఒక్కరు ముఖ్యమేనని, ఎన్నికల ప్రక్రియలో సంబంధిత అధికారుల సమన్వయంతో చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు. పి. ఓ. డైరీ, 17సి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజున అవసరమయ్యే కవర్ లో సరైన సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల పట్ల మర్యాదగా వ్యవహరిం చాలని, ఈ. వి. ఎం., వి. వి. ప్యాట్లపై ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండడం ముఖ్యమని తెలిపారు. శిక్షణ తరగ తులలో మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను ప్రతి ఒక్కరూ ఏకాగ్రతతో నేర్చుకొని విధులలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజున ఏదైనా సమస్య తలెత్తినట్లయితే వెంటనే సెక్టోరల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని, విధులు నిర్వహించే అధికారులు ఆత్మవిశ్వాసంతో పని చేయాలని, విధులలో ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ముందుగానే చేరుకొని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కేటాయించిన ప్రకారంగా సరిచూసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఏర్పాటుచేసిన కౌంటర్ల సంఖ్య పెంచడం జరుగు తుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు పి. పి. టి. లు అందిస్తా మని, అందులో అన్ని విషయాలు క్లుప్తంగా చేర్చడం జరిగిందని తెలిపారు. వేసవి అయినందున ఉష్ణోగ్రత దృష్ట్యా పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల అయిన నాటి నుండి మే 13న పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ పూర్తయ్యే వరకు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను ఎన్నికల విధుల నుండి తప్పించాలి

### సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర



**బచ్చన్నపేట ఏప్రిల్ 2 ( జనం సాక్షి)** ఎన్నికల విషయంలో మాట్లాడడానికి సిపిఎం నాయకులు జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషను కలవడానికి పోతే వారి పట్ల దురుసుగా ప్రవర్తించిన కలెక్టర్ ను ఎన్నికల విధుల నుండి వెంటనే తొలగించాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ అన్నారు. మంగళవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ. శనివారం రోజున ఎన్నికల సంబంధించిన అంశాల పైన ఎన్నికల రిటర్నింగ్ అధికారైన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ పాషా దృష్టి కి తీసుకెళ్లేందుకు కలెక్టర్ కార్యాలయానికి సీపీఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి తోపాటు సిపిఎం ప్రతినిధి బృందం వెళ్లడం జరిగిందని అన్నారు కలెక్టర్ను కలుస్తామని సీసీకి సమాచారం ఇవ్వగా ఎన్నికలు అయిపోయేంతవరకు రాజకీయ పార్టీ నాయకులు కలెక్టర్ ను కలవద్దని చెప్పారని ఈ వైఖరి సరైనది కాదు కలెక్టర్ విషయం చెప్పేది ఉంది ఒకసారి అడగమని మళ్లీ చెప్పగా ఒకరినే రమ్మంటాడు సారు అని అతను చెప్పడం జరిగిందన్నారు.చాంబర్లోకి సిపిఎం జిల్లా కార్యదర్శి వెళ్ళగానే కలెక్టర్ ఇక్కడికి ఎందుకు వచ్చావు కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదు చేయాలి అని తెలవదా మీ పార్టీ నుండి ఎన్నికల సమావేశాలకు వచ్చేటోడు ఎవడు వాడు వాడికి తెలువదా అంటూ అమర్యాదగా దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని జనగామ నియోజకవర్గ ఎన్నికల సమావేశము గూర్చి 48 గంటలకు ముందే పర్మిషన్ తీసుకోవాల్సి ఉంది ఈ విషయంపై సువిధ లో అప్లై చేసుకునేందుకు వెళ్లగా ఓపెన్ కావట్లేదు అని ఆన్లైన్ సెంటర్లో చెప్పారు. ఈ విషయంపై ఆర్డీవో కార్యాలయానికి వెళ్తే అక్కడ కూడా ఓపెన్ కావట్లేదని మేము ఏమి చేయలేమని అన్నారు.ఈ విషయంపై క్లారిటీ కోసం కలెక్టర్ కార్యాలయానికి వెళ్తే మేము చెప్పే విషయాలు వినకుండా ఇక్కడికి రావద్దు అనడం ఎంతవరకుసమంజసం అని ప్రశ్నించారు. కలెక్టర్ అహంకారపూరిత వైఖరి వలన ఎన్నికలు ఎలా సజావుగా నిర్వహిస్తారని ఏవైనా ఎన్నికలకు సంబంధించిన సమస్యలు ఉంటే జిల్లా రిటర్నింగ్ అధికారి కి ఫిర్యాదు ఎలా చేయాలని అన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఎన్నికలు సజావుగా సాగాలంటే దురుసుతనం ఉన్న జిల్లా కలెక్టర్ ను ఎన్నికల విధులను తప్పించి జనగామ జిల్లాలో ఎన్నికలు సజావుగా సాగే విధంగా కేంద్ర ఎన్నికల సంఘం చూడాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు రాజకీయ పార్టీ ఎన్నికలే అని రాజకీయ పార్టీ నాయకులకు ప్రజలకు సమయం ఇవ్వకుండా వారి యొక్క అనుమానాలను సందేహాలను నివృత్తి చేయకుండా ఎన్నికలు ఏ విధంగా సజావుగా సాగుతాయని ప్రశ్నించారు. ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్ పై మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్ బైరగోని బాల రాములు నాయకులు పర్వతం నరసింహులు కుమార్ ఉన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాముసు ప్రారంభం

## మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్



**జనగామ బ్యూరో, మార్చి 02(జనంసాక్షి ):** ఈ రోజు రఘునాథపల్లి మండలం శివజీనాగర్ గ్రామంలో ఎండకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రామును మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఏపీఎం కందారి సారయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు (MSP) గిట్టుబాటు ధర కల్పించడానికి మహిళ సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచారు అన్ని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకొని ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా కొనుగోలు సజావుగా సాగడానికి మహిళలకు సహకరించాలని కోరారు. మరియు ప్రతి రైతు ఆరబెట్టినా ధాన్యాన్ని, తూర్పారబట్టాక నే కేంద్రానికి తూసుకొని రావాలని తెలియజేస్తూ IKPఅధికారులు, వ్యవసాయ అధికారులు మహిళల రైతులకు ఏలాంటి ఇబ్బంది రాకుండా సీరియల్ ప్రకారం కాంటా వేసి వారం లో డబ్బులు రైతు ల ఖాతాలో జమ అయేవిదంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు పంట కాంటా 41% మాత్రమే వేయాలని కొనుగోలు కమిటీ వారికి సుచించారు. గ్రేడ్ ధర 2203/- కామన్ గ్రేడ్ ధర 1883/- ఉందని తెలియజేస్తూ రైతులు మధ్య దళారులు వద్ద అమ్ముకొని మోసపోదాని తెలిపారు. PPcసెంటర్ ప్రతి రైతు చివరి గింజ కొనే వరకు ఈ కేంద్రాము ఉంట్టుదని రైతులు మాత్రం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ తేమ 17% లోపు ఉండేలా ప్రతి కుప్ప తూర్పారబట్టాక కానే కాంటా వేస్తారని రైతులకు తెలియజేస్తూ కొనుగోలు కేంద్రంలో పని చేసే మహిళలకు రైతు లు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. హమాలి వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదే విదంగా ప్రతి కేంద్రం లో మంచి నీటి సౌకర్యం కల్పించాలని, ANM ఆశాలు ORM ప్యాకెట్లు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో CC లు సూత్రపు సంపత్,మొగుళ్ల రినవతి ,వివోఏ రాజేశ్వరి ,కమిటీ మెంబర్లు శోభ,కావ్య,ఎమ్మెల్యే,మౌనిక ,మహిళలు మరియు రైతులు పాల్గొన్నారు.

# దళిత వికాస సమితి కరపత్రాల ఆవిష్కరణ



**ఖానాపూర్ ఏప్రిల్ 02 (జనం సాక్షి)**దళిత వికాస సమితి పార్లమెంట్ ఎన్నికలలో కాం గ్రెస్ పార్టీకి మద్దతు తెలుప ుతూ ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణలు ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత వికాస సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్ధార్థ మాట్లాడారు. దళిత డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, దళిత వికాస సమితి ఖానాపూర్ నియోజకవర్గం ఇన్చార్జి మైస శ్రీనివాస్, బాధ్యులు సట్టి సాయన్న, మసూరి అర్చన లతో పాటు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ తోట సత్యం, నాయకులు లక్ష్మీపతి గౌడ్, బాలసంకుల రాజేందర్, షౌకత్ పాషా, రాజ్ కుమార్, శేషాద్రి, తదితరులు ఉన్నారు.

# మే 7 నుంచి కనకదుర్గ అమ్మవారి మొదటి వార్షికోత్సవం



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 02 , (జనం సాక్షి ) :** మండలంలోని తాట కొండ గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కనకదుర్గ పరమేశ్వరి అమ్మవారి మొదటి వార్షికోత్స వ (తిరుగు పండుగ) మే 7 నుంచి 9 వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకుడు జీడిక ంటి వరుణాచార్యులు, దేవాలయ ఉత్సవ కమి టీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శ్రీ కనకదుర్గ పరమేశ్వరి అమ్మవారి మొదటి వార్షికోత్సవం (తిరుగు పండుగ) సందర్భంగా మే 07 మంగళవారం రోజున సాయ ంత్రం 06 గంటలుకు గణపతి పూజ,పుణ్య హవ చనం,రక్షాబంధనం, అర్చన ఆరేగింపు ,తీర్థ ప్రసాద వితరణ,08 బుధవారం రోజున అమవాస్య ఉదయం 05.30 గంటలకు అమ్మవారికి అభిషేకం అలంకరణ కలశరాధన , మండపారాధన హవణం, మహా పూర్ణా హుతి సంప్రోక్షణ, ఆశీర్వచనం ఆరేగింపు, తీర్థ ప్రసా ద వితరణ,08 సాయంత్రం ఓడి బియ్యం, బోనాలు చెల్లించుట, కథ చెప్పడం ఉంటుం దని,09 గురువారం రోజున ఉదయం బలిహరణ, భక్తులు మొక్కులుచెల్లించుట కార్యక్రమా లుఉంటాయ న్నారు. గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ,ప్రసాదాలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్య క్రమంలో అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు,అన్ని కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

# సిఓఇ పరీక్షలో మస్కాపూర్ విద్యార్థి ప్రతిభ




**ఖానాపూర్ రూరల్ 2 ఏప్రిల్ (జనం సాక్షి):** తెల ంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠ శాలల సొసైటీ ఆధ్వర్యంలో నిం్వహిస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ (సి ఓ ఇ ) గురుకుల కాలేజిల్లో ఇం టర్ మొదటి సంవత్సరం ప్రవేశం కోసం నిర్వహి ంచిన పరీక్ష లో మస్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి సాడిగే విజ్ఞాన్ సాయి ప్రతిభ కనబర్చి సీటు పొందారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ లో సి ఓ ఇ పరీక్ష ను రెండు దశల్లో నిర్వహించి ఎంపికైన విద్యార్థుల కు 18 సి ఓ ఇ కాలేజీల్లో ప్రవేశాలు కల్పిస్తారు. వీరికి ఇంటర్ మొదటి సంవత్సరం నుండే నీట్,ఐఐటీ ల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక తర్ఫీదు ఇస్తారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజ్ఞాన్ సాయి ని ఎంపీటీసీ పుప్పాల స్వప్న,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇర్రి నరేందర్ రెడ్డి,బోనగిరి నరేందర్,తొంటి శంకర్, కుర్ర శేఖర్,జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య,కందూరి శ్రీనివాస్ లు అభినందించారు.

# పిఓలు ఏపీఓ లకు ఎన్నికల నిర్వహణపై రెండవ రోజు శిక్షణ




**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 02 , (జనం సాక్షి ) :** రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఘనపూర్ డిఎస్ వెంకన్న ఉద యం10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఘనపూర్ నియో జకవర్గ స్థాయి నందలి ఎన్నిక విధులు పడిన మూడు వందల మంది ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ లకు జిల్లాప్రజా పరిషత్ పాఠశాల శివునిపల్లి నందు ఆరుగు రు శిక్షణ నిపుణులచేత రెండో రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ రెండవ రోజు శిక్షణ కార్యక్రమం లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికా రులకు ఎన్ని కల విదులు,ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్( ఈవీఎం) లను అమ ర్చు విధానము, మాక్ పోల్ నిర్వహించు విధానము,ఫారం12-డి బ్యాలెట్ ఓటును వినియోగిం చు విధానం, ఇతర ఎన్నికల విధుల పట్ల క్షుణ్ణంగా అవగాహన కల్పించినారు. ఈకార్యక్రమంలోరెవెన్యూ డివిజనల్ అధికారీ డిఎస్ వెంకన్న, తహాసిల్దార్ ఘన్పూర్ వెంక టేశ్వర్లు,డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్,ఘన్పూర్ నియోజకవర్గ స్థాయినందలి 9మం డలాల తాహసిల్దారు,డిప్యూటీ తాసి ల్దారులు ,ఆర్ఐలు అర్జున్, రవీందర్,శిక్షణ నిపుణులు, ప్రిసైడింగ్, అసిస్టెం ట్ ప్రిసై డింగ్ అధికారులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ సీఈవో జనగామ అనిల్ కుమార్ ,జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ లు శిక్షణ కార్యక్రమాన్ని పర్య వేక్షించారు. పలుసూచనలు సలహాలు ఇచ్చారు.

# గొల్ల కురుమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షునిగా రాజన్న యాదవ్



**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, (జనంసాక్షి) :**తెలంగాణ రాష్ట్ర గొల్ల కురుమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం పొట్యాల గ్రామానికి చెందిన రాజన్న యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షుడు గోసుల శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో రాజన్న యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా రాజన్న యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా తనను నియమించినందుకు వ్యవస్థాపాక అధ్యక్షుడు గోసుల శ్రీనివాస్ యాదవ్ కు మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గెల్లి రాజలింగు యాదవ్, నవాబు గారి భూమన్న యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కంకరాజు యాదవ్, రాష్ట్ర నాయకత్వానికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఏ నమ్మకం తోటి నన్ను రాష్ట్ర అధ్యక్షులుగా ఏన్నుకున్నారో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాతి అభివృద్ధి, హక్కుల కోసం క్రమశిక్షణ తో పని చేస్తానని, సంఘాన్ని నిర్మాణం చేస్తానని అన్నారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షునికి నెన్నెల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న యాదవ్ అభినందనలు తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న డబ్బులు సీజ్



**నెరడిగొండ ఏప్రిల్2(జనంసాక్షి)** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ నియమాలిలో బాగ ంగా మంగళవారం రోజున మండల సమీపంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద ఎఫ్ఎస్టి టీమ్ పోలీసులు తనిఖీ నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తున్న రూ. 2లక్షల 25వేలు డబ్బులను అదుపులోకి తీసుకుని డబ్బులు సీజ్ చేశారు. అక్రమంగా మద్యం డబ్బు ఇతర నిషేధిత మాదకద్రవ్యాలు వస్తువులను రవాణా ఆస్కారం లేకుండా చెక్ పోస్టుల వద్ద పకడ్బందీగా తనిఖీ నిర్వహిస్తామని సిఐ,ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొన్నారు.

# కాంపల్లి శంకర్ జన్మదిన సందర్భంగా సాయి భోజన్

## గర్భిణులకు బాలింతలకు రోగులకు అన్నదానం

## బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ



**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళ వారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వ ర్యంలో రాజేశ్వరి శంకర్ సహకారంతో ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ జన్మ దిన సందర్భంగా గర్భిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని విని యోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం - అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, స్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు దుర్గం మారుతి, సేవకులు, రౌతు సాయి వేల్పుల రాజేందర్, దాగం తిరుపతి, ఎండి యూసఫ్, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 02 , ( జనం సాక్షి ) :** కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని డాక్టర్ కడియం కావ్యాను,మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని హనుమకొండలోని కడియం శ్రీహరి నివాసంలో మండలంలోని తాటికొండ గ్రామానికి చెంది న కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టా నం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ మార్క శ్రీనివాస్ గౌడ్, జనగాం జిల్లా ఎస్టీ సేల్ చైర్మన్ లూనావత్ సుమన్ నాయక్, జిల్లా ఓబిసి సెల్ కోఆర్డినేటర్ చల్లా తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నలిమల ఏలియా, మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్ , సమ్మక్క సారక్క జాతర కమిటీ డైరెక్టర్ తాటి కాయల రాజు, కిసాన్ సేల్ మండల ప్రధాన కార్యదర్శి రొయ్యల దుమయ్య, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకు లు మారపాక శ్రీనివాస్, మారపాక వెంకటస్వామి, సిరిగిరి అనిల్, దాసరి మొండయ్య, తదితరులు పాల్గొ న్నారు.

## బెల్ట్ షాప్ లలో అక్రమ మద్యం అమ్మకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 02 , (జనం సాక్షి) :**ఎన్నికల కోడ్ అమలులోకి ఉన్న నేపథ్యంలో బెల్ట్ షాప్ లలో అక్రమమద్యం అమ్మకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో డి ఎస్ వెంకన్న,ఏసీపీ భీమ్ శర్మ అన్నారు.మంగళవారం రెవెన్యూడివిజనల్ అధికారి ఘనపూర్ డిఎస్ వెంకన్న, ఏసిపి ఘనపూర్ భీమ్ శర్మ నియోజక వర్గం నందలి అన్ని మండలాల ఎక్సైజ్ సిఐలు, ఎస్ ఐ లతో అత్యవ సర సమావేశం నిర్వహించి ఎన్నికలు ప్రశాంత, నిష్పక్ష పాత వాతావరణం లో జరిగేందుకు లిక్కర్ సరఫరా మీద నియంత్రణ , బెల్ట్ షాప్ లలో అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల ని ,వైన్ షాప్ ల నందు లిక్కర్ సరఫరా విషయం లో కూడా నిఘా ఉంచాలని, ఇతరత్రా ఎన్నికల కోడ్ అమ లు పరుచు విషయం లో ఎక్సైజ్ వారి సేవలు, విధుల పట్ల తగు సూచనలు సలహాలు ఇచ్చినారు. ఈ కార్య క్రమంలో ఎక్సైజ్ సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపయ్య



**రేగొండ,ఏప్రిల్02(జనం సాక్షి)**వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి జెండాను ఎగరవేసి తీరుతామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపయ్య అన్నారు. మంగళవారం రేగొండ మండల కేంద్రంలోని బిజెపి బూత్ స్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గారంటీల పేరు చెప్పి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందని ఆయన అన్నారు ప్రజలను గారడీ కొట్టించి ముఖ్యమంత్రి పేరు చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి పై దుమ్మెత్తి పోశారు. ఎన్నికల సమయంలో ప్రవేశపెట్టిన కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఎంతవరకు అమలు చేశారో కాంగ్రెస్ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆయన సూచించారు. మహిళలకు ఇవ్వవలసిన 2500, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్ల హామీని కాంగ్రెస్ పార్టీ కొండెక్కించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై ఉన్న నమ్మకాన్ని కోల్పోయారని మూడోసారి ముచ్చటగా నరేంద్ర మోడీ హాట్రిక్ ప్రధానిగా పగ్గాలు చేపట్టడం ఖాయమని జ్యోతిష్యం చెప్పారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల అమలు చేయడంలో ఆ విఫలం కాగా,నియంత పోకడ నెమ్మదిగా బయటపడుతుందని దాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సైతం తెలంగాణ ప్రజలు మట్టి కరిపించారన్న సంగతి మరవ కూడదని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి ధుంపిల్లపల్లి గ్రామ బూత్ అధ్యక్షుడు జున్నుతుల రాజు, మాజీ సర్పంచ్ అజ్మీరా రవీందర్,మాజీ ఉపస ర్పంచ్ నీరటి రంజిత్, మండల నాయకులు బండి శ్రీను, పిండి రమేష్, శ్రీరాముల రమేష్బోయిని భద్రయ్య పసుల పాణి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్



**పాలకుర్తి, ఏప్రిల్ 02 (జనం సాక్షి)** సిపిఎం పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పైన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ మండల నాయకులు సోమసత్యం అధ్యక్షత వహించగా రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించిన అంశాల పైన ఎన్నికల రిటర్నింగ్ అధికారైన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు కలెక్టర్ కార్యాలయానికి సిపిఎం ప్రతినిధి బృందం వెళ్లి కలెక్టర్ ను కలుస్తామని సీసీ కి సమాచారం ఇవ్వగా, ఎన్నికలు అయిపోయేంతవరకు రాజకీయ పార్టీ నాయకులు కలెక్టర్ ను కలవద్దని చెప్పారని కాగా, ఈ వైఖరి సరియైనది కాదు కలెక్టర్ కు విషయం చెప్పేది ఉందని ఒకసారి అడగమని మళ్లీ చెప్పగా సారు ఒక్కరినే రమ్మంటున్నారని అతను చెప్పడంతో ఛాంబర్ లోకి సిపిఎం జిల్లా కార్యదర్శి వెళ్లగానే ఇక్కడికి ఎందుకు వచ్చావు, కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదు చేయాలని తెలవదా, మీ పార్టీ నుండి ఎన్నికల సమావేశాలకు వచ్చేటోడు ఎవడు వాడు వానికి తెలవదా అంటూ అమర్యాదగా దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిపిఎం కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అహంకార పూరిత వైఖరి వలన ఎన్నికలు ఎలా సహజంగా నిర్వహిస్తారని ఏమైనా ఎన్నికలకు సంబంధించిన సమస్యలు ఉంటే జిల్లా రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు ఎలా చేయాలన్నారు. సిపిఎం నేతల పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన కలెక్టర్ వెంటనే వెనక్కి తీసుకోని క్షమాపణలు చెప్పాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సిపిఎం సీనియర్ నాయకులు మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, పనికిరా రాజు, మూస్కు ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న

## పాలకుర్తిలో ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి వేడుకలు



**పాలకుర్తి, ఏప్రిల్ 02 (జనంసాక్షి)** బడుగు, బలహీన వర్గాలను ఏకంచేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో, ఆయుధ సంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి, బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్ల గౌడ్,గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కోఆర్డినేటర్ మొలుగూరి యాకయ్య గౌడ్, ఓబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ పులి గణేష్ లు కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పాలకుర్తి మండల గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరును పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు, అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారు పోతుల శ్రీనివాస్ గౌడ్ , పాలకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం, గౌడ సంఘం నాయకులు బండి సోమన్న గౌడ్,కళ్లెం పర్శరాములు గౌడ్ ,మెరుగు ఉప్పలయ్య గౌడ్, పోశెట్టి వెంకన్న గౌడ్, గిరగాని సమ్మయ్య గౌడ్ , కే .శ్రీనివాస్ గౌడ్, కే.మహేష్ ,నారగోని ఎల్లయ్య గౌడ్, మాదాస్ హరీష్ గౌడ్ ,పూజారి అశోక్ గౌడ్ ,గిరగాన్ నాగేశ్వర్ గౌడ్, బత్తుల రమేష్ , కాటబత్తిని సోమన్న బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.